ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

చిత్తూరు జిల్లా వార్తలు

శుక్రవారం 23 జూన్ 2023

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



చిన్నారులను బలితీసుకున్న గుంత -మృతి చెందిన పూర్ణిమ శ్రీ, మదన్

ఈ పాపం ఎవరిది?

● మరుగుదొడ్డికోసం తవ్విన గుంతలో పడి అక్కా తమ్ముడి దుర్మరణం

● నాడు- నేడు పనులకు బిల్లులు రాక అర్ధంతరంగా వదిలేయడంతో ప్రమాదం ● తెల్లరాళ్లపల్లెలో విషాదం

యాదమరి, జూన్ 22: ఆ ఇద్దరు చిన్నారులను బలి తీసుకున్న పాపం ఎవరిది? పాఠశాల వద్ద మరుగుదొడ్డి కోసం ఏడడుగుల గుంత తీసి అలాగే వదిలేసిన కాంట్రాక్టరుదా? బడి ఆవరణలో గుంత వద్ద రక్షణ చర్యలు చేపట్టని అధికారులదా? బిల్లులు ఇవ్వకుండా పనులు ఆగేందుకు కారణమైన ప్రభుత్వానిదా? ఎవరిదైతేనేం ఎంతో భవిష్యత్తు ఉన్న అక్కా తమ్ముళ్ల అసువులు బాశారు. ఆ తల్లిదండ్రులకు కడుపు కోత మిగిల్చారు. ఈ విషాద ఘటన గురువారం సాయంత్రం యాదమరి మండలం తెల్లరాళ్లపల్లెలో చోటుచేసుకుంది.వివరాలిలా ఉన్నాయి. తెల్లరాళ్లపల్లెకు చెందిన సతీష్, హేమలత దంపతులకు కుమార్తెలు అశ్విని, పూర్ణిమశ్రీ(10), కుమారుడు మదన్(2) పిల్లలు. తమకు చాక్లెట్లు కావాలంటూ పూర్ణిమశ్రీ, మదన్ గురువారం సాయంత్రం తల్లిదండ్రులను అడిగారు. వారు డబ్బు లిచ్చి పక్కనే ఉన్న అంగట్లో తీసుకోమని చెప్పి పంపించారు. అంగడికోసం పిల్లలిద్దరూ బడి ఆవరణలో నుంచి అటువైపునకు వెళ్తున్నారు. ఈ క్రమంలో నాడు- నేడు పనుల్లో భాగంగా బడి ఆవరణలో మరుగుదొడ్ల కోసం తవ్విన ఏడు అడుగుల గుంతలో పడిపోయారు. వర్షానికి ఆ గుంత నిండా నీళ్లున్నాయి. వీళ్లు పడిపోయిన సమయంలోనూ వర్షం పడుతుండటంతో అటువైపు ఎవరూ రాలేదు. పిల్లలు ఇంకా రాలేదంటూ గంట తరువాత తల్లిదండ్రులు ఊరంతా వెదికారు. పాఠశాల దారిలో వస్తూ చూడగా మరుగుదొడ్ల కోసం తవ్విన గుంతలో ఇద్దరు చిన్నారులు శవమై కనిపించారు. ఆ గుంతను తవ్వి వదిలేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండు చేశారు. కాగా, నాడు నేడు పనుల కింద తవ్విన గుంతకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులను ఆపేశారు. ఈ క్రమంలో ఇంతటి ఘోరం జరిగింది. ఎస్ఐ సుమన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

లక్షలు ఖర్చుపెట్టి..

సతీష్, హేమలత దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. వీరికి మాటలు సరిగా రావడంలేదు. ఈ క్రమంలో మగబిడ్డ కావాలని సతీష్ ఆస్పత్రుల చుట్టూ తిరిగి వైద్యం చేయించుకున్నాడు. చివరగా మగ బిడ్డ(మదన్) జన్మించాడు. ఆస్పత్రులకు లక్షలు ఖర్చుపెట్టిన తరువాత పుట్టిన బిడ్డ ఇలా శవమై కనిపించడంతో తల్లడిల్లిపోయారు. అక్కా తమ్ముళ్ల మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

మరో 3 రోజులు వానలు

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 22: బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల అవర్తనం కారణంగా జిల్లా అంతటా వర్షాలు కురుస్తున్నాయి. మరో మూడు రోజులపాటు జిల్లా అంతటా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు.బుధవారం ఉదయం 8నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు 23 మండలాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిశాయి. చాలాచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అర్ధరాత్రి వేళల్లో కూడా అప్రకటిత విద్యుత్ కోతలు విధించారు. మండలాలవారీగా గంగాధరనెల్లూరులో 31.4, చిత్తూరులో 31.2, పాలసముద్రంలో 27.6, కుప్పంలో 21, యాదమరిలో 18.2, సదుంలో 15.2, గంగవరంలో 14.8, పలమనేరులో 12, పెద్దపంజాణిలో 7.6, గుడిపాలలో 6.6, బంగారుపాళ్యంలో 6.4, రొంపిచెర్లలో 6.2, పుంగనూరులో 6, బైరెడ్డిపల్లెలో 5.4, చౌడేపల్లిలో 5.2, సోమలలో 4.8, గుడుపల్లెలో 4.6, రామకుప్పంలో 3.8, ఐరాలలో 3.6, శాంతిపురంలో 2.2, వి.కోటలో 2.0, పూతలపట్టులో 1.6, తవణంపల్లెలో 1 మిమీ చొప్పున వర్షపాతం నమోదైంది. కాగా, చిత్తూరులో గురువారం సాయంత్రం అరగంట పాటు తేలికపాటి వర్షం కురిసింది.

వైసీపీ నేతలకు క్యాష్ కౌంటర్‌గా వెంకటగిరి

● బహిరంగ సభలో నారాలోకేశ్ ధ్వజం

వెంకటగిరి/తిరుపతి, ఆంధ్రజ్యోతి: వెంకటగిరిని వైసీపీ నేతలు క్యాష్ కౌంటరుగా మార్చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. యువగళం కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుపతి జిల్లాలోని వెంకటగిరి మండలంలో పాదయాత్ర జరిగింది. కమ్మపాళెం క్యాంప్ సైట్ నుంచి పోలేరమ్మ గుడి, పాతబస్టాండు, త్రిభువన్ సెంటర్, ఆర్టీసీ బస్టాండు, వెంకటగిరి క్రాస్, పాలకేంద్రం, రాపూరు క్రాస్, నిడిగల్లు క్రాస్, బంగారుపేట, జంగాలపల్లి, సిద్దగుంట మీదుగా రాత్రి 12 గంటల ప్రాంతంలో నిడిగల్లు బస కేంద్రానికి లోకేశ్ చేరుకున్నారు. వెంకటగిరిలోని పాతబస్టాండు కూడలిలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 'దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డికి మంచి పేరుంది. ఆయన కుమారుడు రామ్‌కుమార్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యే టికెట్ కోసం అరాచక శక్తులను పక్కనపెట్టుకుని పేదలను ఇబ్బందిపెడుతున్నారు. ఆయన ముందర ఎవరూ కూర్చోకూడదంట! చేతులు కట్టుకుని నిలబడే మాట్లాడాలట. కలువాయి మండలంలో వైసీపీ నేతలు 600 ఎకరాలు కబ్జా చేస్తే ఎమ్మెల్యే ఆనం పోరాడి కొన్ని పట్టాలు రద్దు చేయించగలిగారు. ప్రస్తుతం లోకాయుక్తలో కేసు నడుస్తోంది. నియోజకవర్గంలోని వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను వైసీపీ నేతలు కబ్జా చేశారు. దళితుల భూములనూ విడిచిపెట్టలేదు. పెన్నా నదిలో ఇసుకను దోచేస్తున్నారు. వెంకటగిరి టైలర్స్ కాలనీలో పార్కులు, గుడులు, బడుల కోసం వదిలిన స్థలాన్ని దొంగపత్రాలు సృష్టించి అమ్మేశారు.పోలీస్ స్టేషన్లలో పంచాయితీల దగ్గర నుంచి ఎర్రచందనం, ఇసుక, గ్రావెల్ మాఫియా వరకు రామ్‌కుమార్ రెడ్డి కుడిభుజం ఎల్‌కేఆర్ చేతుల మీదుగానే నడుస్తోంది. బజారు సెంటరులో రూ.10కోట్లతో అక్రమంగా భవనం నిర్మించాడు(భవనం వైపు చూపిస్తూ). మున్సిపాల్టీలో ఎలాంటి అనుమతి కావాలన్నా ఆయనకు కప్పం కావాల్సిందే. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసిన శ్యాంప్రసాద్ రెడ్డి ఏకంగా సోమల కెనాల్‌ను పూడ్చిపెట్టాడు. ప్రశాంతంగా ఉండే వెంకటగిరిని భూకబ్జాలకు, ఎర్రచందనం స్మగ్లింగుకు, ఇసుక దందాకు అడ్డాగా మార్చేశారు' అంటూ ధ్వజమెత్తారు. వెంకటగిరికి జగన్ ఇచ్చిన హామీలేవీ నిలబెట్టుకోలేదన్నారు

ఉగాండాకు పారిపోయినా వదిలిపెట్టను

'ఇప్పుడే ఓ పెద్దాయన చెబుతున్నాడు. అధికారంలోకి వచ్చాక హోం మినిస్ట్రీ తీసుకోమని. ఏ శాఖ అనేది చంద్రబాబు చూసుకుంటారు. కానీ నా దగ్గర రెడ్‌బుక్ ఉంది. అందులోని వారు వెంకటగిరిలో ఉన్నా, ఉగాండాకు పారిపోయినా వదిలిపెట్టను. పట్టుకొచ్చి లోపలేస్తా. వైసీపీ నాయకుల భూ అక్రమాలపై సిట్ వేసి ఆ భూములు వెనక్కి తీసుకుని పేదలకు పంచుతాం' అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

పూతలపట్టు పోలీసులపై తమిళనాడులో కేసు నమోదు

పూతలపట్టు, జూన్ 22: పూతలపట్టు పోలీసులపై తమిళనాడులో కేసు నమోదైంది. పూతలపట్టు మండలంలో జరిగిన బంగారు నగల చోరీకేసులో నిందితుల గాలింపుకోసం సీఐ ఆశీర్వాదం, పూతలపట్టు ఎస్ఐ హరిప్రసాద్ తమ సిబ్బందితో 15 రోజుల కిందట తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి వెళ్ళారు. అయ్యప్పన్, అతడి భార్య పూమతితో పాటు మరికొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీరిలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇదిలావుండగా చిత్తూరు పోలీసులు తమను హింసించి, లైంగికంగా వేధించారని కృష్ణగిరికి వెళ్లాక మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడి పోలీసులు ఎస్ఐతో పాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. కృష్ణగిరి పోలీసులు ఈ కేసు విచారణను చిత్తూరుకు బదిలీ చేస్తారా? లేదా కృష్ణగిరిలోనే కొనసాగిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

గర్భిణులు, బాలింతలకు ఇళ్లవద్దకే పోషకాహారం

చిత్తూరు, జూన్ 22: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో కొన్ని మార్పులు, చేర్పులు చేస్తూ వచ్చే నెల నుంచి గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ కిట్‌తో పాటు పౌష్టికాహారాన్ని అందివ్వనున్నట్లు జిల్లా మహిళ, శిశు అభివృద్ధి సాధికారిత అధికారిణి శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా ఇంటికి వైఎస్సార్ కిట్లు అందివ్వడంతో పాటు మొదటి ఫేజ్‌లో 1 నుంచి 15వ తేదీ వరకు మూడు కిలోల బియ్యం, కిలో పప్పు, అర లీటరు నూనె, జొన్న పిండికి బదులుగా రెండు కేజీల రాగి పిండి, కేజీ అటుకులు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల వేరుశెనగ చిక్కీలు, 250 గ్రాములు ఎండు ఖర్జూరాలు, 13 కోడిగుడ్లు, 2.5 లీటర్ల పాలను అందిస్తామన్నారు. రెండో ఫేజ్‌లో 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 12 కోడిగుడ్లు, 2.5 లీటర్ల పాలను అందిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసుకున్న గర్భిణులు, బాలింతలకు మాత్రమే ఇవి వర్తిస్తాయని పేర్కొన్నారు.

మామిడికి గిట్టుబాటు ధర అమలేది?

మార్కెట్ యార్డులో ఓ మూలన ఏర్పాటు చేసిన ధరల పట్టీ

చిత్తూరు (సెంట్రల్), జూన్ 22: మామిడికి గురువారం మార్కెటింగ్ అధికారులు నిర్ణయించిన మామిడి ధరలు యార్డుల్లో ఎక్కడా అమలు కాలేదు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో తోతాపురి రూ.12, బేనీషా రూ.20, కాలేపాడ్ రూ.40గా ప్రకటించారు. చిత్తూరు మార్కెట్ యార్డులో తోతాపురి రూ.12, బేనీషా రూ.10 నిర్ణయించారు. కేవలం 20 కిలోమీటర్ల దూరంలోని ఈ రెండు మార్కెట్ యార్డుల్లో బేనీషా ధర రూ.10 తేడా ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక తోతాపురి రూ.12గా ధర నిర్ణయించినా, యార్డుల్లో మాత్రం రూ.9 చొప్పున ఇస్తున్నారు. గాలి వానకు ఒకవైపు మామిడి కాయలు రాలిపోతుంటే, మరో వైపు చెట్ల నుంచి కోసిన కాయలకూ గిట్టుబాటు ధర కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. గిట్టుబాటు ధర అమలులో కలెక్టర్ ఆదేశాలను సైతం మార్కెటింగ్ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతులకు కనిపించేలా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ధర నిర్ణయంలో వారిని మరింత గందరగోళంలో గురిచేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇకనైనా గిట్టుబాటు ధరల అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

చిత్తూరు మార్కెట్ యార్డుకు చేరిన మామిడి కాయలు

చిత్తూరులో మండీల వద్ద ఏర్పాటు చేయని ధరల పట్టీ

వైసీపీలో గుబులు

● నేటినుంచి కుప్పంలో మంత్రి పెద్దిరెడ్డి గ్రామబాట

కుప్పం, జూన్ 22: ఎన్నికలు సమీపించే కొద్దీ కుప్పం వైసీపీలో గుబులు ఎక్కువవుతోంది. ఏడాదిగా గ్రామాలలో వైసీపీ శ్రేణులే తమలోతాము దాడులు, దౌర్జన్యాలకు దిగి పోలీసు స్టేషన్లకు ఎక్కుతున్నాయి. మరోవైపు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మంచి ఊపు మీద ఉంది. ఈనెల 15, 16, 17 తేదీల్లో చంద్రబాబు కుప్పంలో పర్యటించి, దిశానిర్దేశం చేశాక ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ మరింతగా పెరిగింది. ఈ నేపథ్యంలో కుప్పం ప్రజల నాడి తెలుసుకోవడానికి ఉపక్రమించింది వైసీపీ. ఇందులో భాగంగానే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నియోజకవర్గంలో ఏకంగా నాలుగు రోజులపాటు పర్యటించనున్నారు. వైసీపీ అధిష్ఠానం ఆదేశంతోనే ఆయన నాలుగురోజుల కుప్పం పర్యటన ఖరారైందని తెలుస్తోంది. 23, 24 తేదీల్లో గుడుపల్లె.. 25, 26 తేదీల్లో రామకుప్పం మండలాల్లో ఆయన పర్యటించనున్నారు. కుప్పంలో బహిరంగ సభలో లేదా ఒకట్రెండు కార్యక్రమాలకో హాజరై వెళ్లిపోతుండే పెద్దిరెడ్డి ఈసారి గ్రామాల బాట పట్టనుండడం విశేషం. వైసీపీ దాడులు, పోలీసుల తీరు మీద నియోజకవర్గంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈనెల 17న రామకుప్పం మండల ఎస్ఐ కృష్ణయ్య, సాక్షాత్తు కోర్టు ఆవరణలోనే ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరించారంటూ ఆ మండలం ఉన్సిగానిపల్లె టీడీపీ మాజీ సర్పంచి మహాదేవీ జయశంకర్ దంపతులు ఆరోపించారు. దీనిపై అప్పటినుంచీ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. ఇప్పటిదాకా ఎస్ఐపై చర్యలు లేవు. అధికార పార్టీ వత్తాసుతోనే పోలీసులు రెచ్చిపోతున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. ఇవన్నీ వైసీపీ ప్రతిష్టను దిగజారుస్తున్నాయి. ఒక్క ఛాన్స్ ఇస్తే నెత్తినెక్కి వీరంగం చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోంది. ఈ పరిస్థితిని గమనించే దిద్దుబాటు చర్యలకు వైసీపీ శ్రీకారం చుట్టిందంటున్నారు. అందులో భాగంగానే పెద్దిరెడ్డి పల్లెబాట కార్యక్రమాలని తెలుస్తోంది.

kotak® కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27, BKC, C-27, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400 051. ప్రాంతీయ కార్యాలయం: డి.నం. 29-4-19, గ్రౌండ్‌ఫ్లోర్, కోదండరామి రెడ్డి స్ట్రీట్, P.B నం. 305, రెవెన్యూ పార్క్ ఎదురుగా, గవర్నర్ పేట, విజయవాడ-520002. కృష్ణాజిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) ప్రొవిజన్లతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన **కొటక్ బ్యాంక్ లిమిటెడ్** ("ది సెక్యూర్డ్ క్రెడిటార్")కు తనఖా పెట్టిన / చార్జ్ చేసినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్, అధీకృత అధికారిచే 30-5-2022న స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే" ఏది అక్కడ ఉంటే అదే** మరియు **"ఎటువంటి అవలంబన లేని"** ప్రాతిపదికన రుణగ్రహీతలు **M/s. చందనా బ్రదర్స్& ఇతరులు** వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన బకాయి **31.05.2023 నాటికి రూ.51,20,279.41/- (రూపాయలు యాభై ఒక్క లక్షల ఇరువై వేల రెండు వందల డెబ్భై తొమ్మిది మరియు నలభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు **01.06.2023.** నుండి వర్తింపుతో తదుపరి వడ్డీలు, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు రాబట్టుకొనుటకు **13 జులై 2023**న ఇ-వేలం ద్వారా విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆస్తుల వివరణకు సంబంధించిన వివరాలు, రిజర్వు ధర (ఇంతకంటే తక్కువకు ఆస్తులు విక్రయించబడవు) మరియు బయానా దిగువ పట్టికలో మరింత స్పష్టంగా తెలుపబడినవి.

అమ్మకానికి ఉంచిన ఆస్తి యొక్క వివరణ	శ్రీ వి. లక్ష్మీపతికి చెందిన ఆస్తి చిత్తూరు జిల్లా, చిత్తూరు సబ్ జిల్లా, చిత్తూరు మండలం, చిత్తూరు మున్సిపాలిటీ నం. 72, చిత్తూరు గ్రామ పరిధిలోని వివరాలు: సర్వే.నం.609/ఏ ఐస్ట్రీటం ఎ.0.040 సెంట్లు లేదా 0.162 హెక్టార్లు ప్లాట్ నం. 8 **సరిహద్దులు: తూర్పు:** సర్వే నం. 617లోని కాలువ, **పశ్చిమం:** 20 అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కె.భానుప్రకాష్‌కు చెందిన ప్లాట్ నం.07 **దక్షిణం:** కె. నరసమ్మకు చెందిన ప్లాట్ నం. 09 ఇందులోని బౌండరీలు తూర్పు నుండి పశ్చిమం ఉత్తరం వైపున 46 అ.ల కొ 14.03మీటర్లు, తూర్పు నుండి పశ్చిమం దక్షిణం వైపున 43 అ.ల లేదా 13.115 మీ. ఉత్తరం నుండి దక్షిణం 30 అ.ల లేదా 9.150 మీ.మొత్తం1335 చ.అ.ల లేదా 148.33 చ.గల ఖాళీ స్థలం. అన్ని ప్రస్తుత భవనాలు మరియు కట్టడాలు దానిపై ఉన్నవి మరియు భవనాలు మరియు నిర్మాణాలతో అవిభక్తంగా ప్రస్తుత మరియు భవిష్యత్ లోని భూమికి జతపరచబోయే లేదా స్థాపించిన శాశ్వత కట్టడాలు లేదా భూమికి జతపరచబడిన ప్లాంట్ మరియు మెషినరీ మరియు ఫర్నిచర్స్ మరియు అన్ని అమరికలతో కలిగిన అన్ని అనుబంధాలు మరియు సంబంధిత తనఖా లేదీ వరకు ఏ సమయంలోనైనా దానిపై నిర్మించబడిన/స్థాపించబడిన నిర్మాణాలతో ఆస్తి.
రిజర్వు ధర (రూ.)	రూ. 30,04,000/- (ముప్పై లక్షల నాలుగు వేలు మాత్రమే)
బయానా రూపాయలు	రూ. 3,00,400/- (మూడు లక్షల నాలుగు వందలు మాత్రమే)

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం నియమనిబంధనలు :

1. **ఆస్తుల తనిఖీ :** ఆసక్తి కలిగిన పార్టీలు ఆస్తులను **23.06.2023 నుండి 12.07.2023 వరకు ఉ.11.00 గం. నుండి మ.3.00 గం. మధ్యన** తనిఖీ చేసుకొనవచ్చును. బయానా దాఖలుకు ఆఖరి తేది మరియు సమయం: **12.07.2023**న **సా.5.00 గం.వరకు.**
2. KMBL's అమోదిత సర్వీస్ ప్రొవైడర్ **M/s ఆక్షన్ టైగర్,** దీని కార్యాలయం **అహ్మదాబాద్, గుజరాత్-380006,** హెల్ప్ లైన్ నంబర్లు **శ్రీ ప్రదీప్ కుమార్ ఫోన్ నంబర్లు 7961200515/9722778828** మరియు హెల్ప్‌లైన్ మెయిల్ ఐడి **sales@AuctionTiger.net,** వెబ్‌పోర్టల్ **www.AuctionTiger.net** ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం అమ్మకం ఉంటుంది.
3. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమిషాలలో బిడ్ చేయబడిన సందర్భంలో 5 (ఐదు) నిమిషాల కొరకు ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో **13 జూలై 2023**న **ఉ.11.00గం. నుండి మ.12.00 గం. వరకు** వేలం అమ్మకం ఉంటుంది.
4. దాఖలు చేయబడే సంబంధిత ఆస్తుల కొరకు బిడ్ ధర అధీకృత అధికారి ("AO") ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు పైగా ఉండాలి మరియు బిడ్దరు వారి ఆఫరును **25,000/- (రూపాయలు ఇరువై ఐదు వేలు మాత్రమే)** లలో తదుపరి పెంచుకొనవచ్చును.
5. ఆస్తి AO ద్వారా ఖరారు చేయబడిన రిజర్వు ధరకు తక్కువగా విక్రయించబడదు. రిజర్వు ధర కన్నా తక్కువగా కోట్ చేయబడిన బిడ్ తిరస్కరించబడుతుంది మరియు ఇమ చేయబడిన బయానా జప్తు చేయబడుతుంది.
6. గెలుపొందిన బిడ్దరు కొనుగోలు మొత్తంలో **25 శాతమును** (ఇప్పటికే చెల్లించబడిన బయానా కలుపుకుని) ఇ-వేలం అమ్మకం కార్యవ్యవహారాలు ముగింపు అయిన **24 గంటల్లోగా** చెల్లించాలి. కొనుగోలు ధరలో మిగిలిన **75 శాతం** మొత్తమును బ్యాంక్ ద్వారా అమ్మకం నిర్ధారణ జరిగిన **15 (పదిహేను) రోజుల్లోగా** లేదా AO విషక్షం మేరకు ప్రాతిపూర్వకంగా ఒప్పందం చేసుకున్న విధంగా సదరు పొడిగించబడిన కాలంలోగా కొనుగోలు దారుడు చెల్లించాలి, లేనిపో కొనుగోలుదారుచే ఇప్పటికే చెల్లించబడిన/డిపాజిట్ చేయబడిన మొత్తాలను బ్యాంక్ స్వాధీనం చేసుకొంటుంది. ఒకవేళ అత్యధిక బిడ్దర్ 24 గం.లోపు చట్టబద్దమైన 25% మొత్తాన్ని చెల్లించకపోతే అతని బిడ్ రద్దు చేయబడుతుంది. మరియు తదుపరి అత్యధిక బిడ్దర్ ఆస్తిని కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయబడుతుంది.
7. బిడ్దర్లు వారి బిడ్డు దాఖలు చేయుటకు మరియు ప్రాసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు అమ్మకం సవివరమైన నియమనిబంధల కొరకు మరియు బిడ్ ఫారాల కొరకు సదరు వెబ్‌సైట్ **www.AuctionTiger.net** ను దర్శించవలసిందిగా కోరబడుతున్నారు.
8. సంబంధిత వివరాలకు తగువిధంగా పూర్తి చేయుటతో నిర్దిత నమూనాలో మాత్రమే బిడ్డను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. ఏదేని ఇతర నమూనాలో/ అసంపూర్తిగా దాఖలు చేయబడిన బిడ్డు తిరస్కరించబడతాయి.
9. KYC డాక్యుమెంట్లు అనగా 1) పాన్ కార్డ్ 2) ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్ 3) ప్రస్తుత చిరునామా రుజువు 4) చెల్లుబాటులో గల ఇ-మెయిల్ ID, 5) సంప్రదించాల్సిన నంబర్లు (మొబైల్/ల్యాండ్‌లైన్) వగైరా వంటి వాటి కాపీలు అన్ని బిడ్ ఫారాలకు జతపరచవలసి ఉంటుంది. సదరు డాక్యుమెంట్ల స్కాన్ కాపీలు పైన తెలిపిన ఇమెయిల్ IDకు దాఖలు చేయవలసి ఉంటుంది.అమ్మకం ప్రకటనతోపాటు వివరించబడిన ఆస్తికి ఎదురుగా తెలిపిన విధంగా బయానా (EMD) **చిత్తూరు** వద్ద చెల్లింపయ్యేలా **కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** పేరున **డిమాండ్ డ్రాఫ్ట్** రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.
10. కాగేరు బిడ్దర్లు బ్యాంక్‌కు ఆమోదయోగ్యమైన నమూనాలో బయానాను బ్యాంకుకు చెల్లింపు రుజువును దాఖలు చేయాలి.
11. బిడ్దర్లు చెల్లుబాటులో గల ఇ-మెయిల్ ఐడిని కలిగి ఉండాలి మరియు అదే విధంగా సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ నుండి సంబంధిత సమాచారము ఇ-మెయిల్ ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
12. కాగేరు బిడ్దర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ఆన్‌లైన్‌లో/స్వయంగా శిక్షణ పొందుటకు పైన తెలిపిన వివరాలపై సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవచ్చును.
13. అయితే, ఏదేని సాంకేతిక తప్పిదాలకు/విద్యుత్ అంతరాయాలకు అధీకృత అధికారి గానీ లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ గానీ లేదా సర్వీస్ ప్రొవైడర్ గానీ ఏ విధంగానూ బాధ్యత వహించరు.
14. విజయవంతం కాని బిడ్దర్ల బయానా ఇ-వేలం ప్రాసీడింగ్స్ ముగింపు లేదా నుండి **7 పని రోజుల్లోగా** తిరిగి ఇవ్వబడుతుంది.
15. అమ్మకం బ్యాంక్ నిర్ధారణకు లోబడియుంటుంది. ఇ-వేలం కొరకు కేటాయించబడిన లేదా మరియు సమయమునకు ముందుగా రుణగ్రహీతలు /హామీదారు(లు) పూర్తి బకాయి మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించినచో, ఎటువంటి అమ్మకం నిర్వహించబడదు.
16. AOకు తెలిసిన ఉత్తమ సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు పైన తెలిపిన ఆస్తులపై ప్రస్తుతం ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయినప్పటికీ కాగేరు బిడ్దరుదారులు టైటిల్/తాకట్టు రుణభారాలకు సంబంధించి వారు సొంతంగా తగు శ్రద్ధ వహించి మరియు సొంత